ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.07.10.2025 సమయం.1310 గంటలు

ముఖ్యాంశాలు

1. కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక న్యాయం పాటిస్తుందని మంత్రి సీతక్క చెప్పారు.
2. సాంస్కృతిక కళా సారథుల వేతనాలను ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో సకాలంలో చెల్లించాలని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశించారు.
3. పెరిగిన చార్జీలకు నిరసనగా బీఆర్ఎస్ శాసనసభ్యులు ఈ ఉదయం హైదరాబాద్ లో ఆర్టీసీ బస్సులో ప్రయాణించి నిరసన తెలియజేశారు.
4. ఆదివాసీ పోరాట యోధుడు కొమురం భీం వర్ధంతిని ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోంది.

సిరిసిల్ల సీతక్క

కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక న్యాయాన్ని పాటిస్తుందని మంత్రి సీతక్క అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కంద్రంలోని మరమగ్గాలపై ఇందిరా మహిళాశక్తి చీరల ఉత్పత్తులను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, చేనేత జౌళిశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామ య్యర్, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి మహేందర్ రెడ్డి లతో కలిసి మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ..

సౌండ్ బైట్ - సీతక్క

పీటీసీ – సిరిసిల్ల

జూపల్లి

సాంస్కృతిక కళాసారథుల వేతనాలను ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో సకాలంలో చెల్లించేలా చర్యలు తీసుకోవాలని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. నిన్న మాదాపూర్ లోని ఆర్ట్ గ్యాలరీలో సాంస్కృతిక కళాసారథి సంస్థల అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్ట్ గ్యాలరీ నిర్వహణను మరింత మెరుగుపర్చాలని అధికారులను ఆదేశించారు.

పీఎన్

కాంగ్రెస్ క్యాండిడేట్

జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ టికెట్  బీసీ అభ్యర్థికి వచ్చే అవకాశం ఉందని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ చెప్పారు. రెండు మూడు రోజుల్లో టికెట్ ఖరారవుతుందని ఆయన అన్నారు. ముగ్గురు ఇంచార్జి మంత్రుల నివేదిక ఆధారంగానే అభ్యర్థి ఎంపిక ఉంటుందని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు.

పీఎన్

బీఆర్ఎస్ బస్సు

పెరిగిన RTC చార్జీలకు నిరసనగా బీఆర్ఎస్ శాసనసభ్యులు సుధీర్‌రెడ్డి, ముఠా గోపాల్, కాలేరు వెంకటేష్ ఈ ఉదయం హైదరాబాద్ లో ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. చార్జీలపై ప్రయాణీకులతో

మాట్లాడి అభిప్రాయాలు తెలుసుకున్నారు. పెంచిన ఛార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు.

పీటీసీ హైదరాబాద్

ఆర్ఏఎఫ్ కిషన్ రెడ్డి

ఈరోజు ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ (RAF) వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా, సిబ్బంది ధైర్యం, క్రమశిక్షణ, అంకితభావానికి వందనం చేస్తున్నానంటూ కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. అల్లకల్లోల సమయాల్లో, శాంతిభద్రతలను కాపాడటంలో, మానవతా సహాయం అందించడంలో.. వారి వేగవంతమైన ప్రతిస్పందన దేశం పట్ల వారి అచంచల నిబద్ధతను ప్రతిబింబిస్తుందని సోషల్ మీడియా పోస్ట్ లో కేంద్ర మంత్రి పేర్కొన్నారు.

పీఎన్

జగిత్యాల "పీఎం శ్రీ"

ఆధునిక సాంకేతిక విద్యను పాఠశాల స్థాయిలో విద్యార్థులకు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం శ్రీ ( ప్రధానమంత్రి స్కూల్ ఫర్ రైజింగ్ ఇండియా) పథకం పూర్తి స్థాయిలో అమలు అవుతోందని జగిత్యాల జిల్లా ధర్మపురి మండల విద్యాధికారి సీతాలక్ష్మి చెప్పారు. ఆకాశవాణితో ఆమె మాట్లాడుతూ..

బైట్ - బీసీఎం ఈవో

పీటీసీ జగిత్యాల

సిరిసిల్ల మణిసాయి

రాజన్న సిరిసిల్ల జిల్లా నమిలిగుండుపల్లికి చెందిన వంగపల్లి మణిసాయివర్మ అనే విద్యార్థి జాతీయ సేవా పథకం అవార్డు అందుకున్నారు. నిన్న ఢిల్లీలో రాష్ట్ర పతి ద్రౌపదీ ముర్ము చేతుల మీదుగా 2022-23 సంవత్సరానికి సంబంధించి 'మై భారత్- నేషనల్ సర్వీస్ స్కీం (ఎన్ఎస్ఎస్)' అవార్డును మణి సాయి అందుకున్నారు. ఈ సందర్భంగా మణిసాయి ఆకాశవాణితో మాట్లాడుతూ...

సౌండ్ బైట్ - మణిసాయి

పీటీసీ సిరిసిల్ల

BREAK

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని Updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ airnews_hyd ని ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel కి సబ్ స్క్రైబ్ చేయండి.

భద్రాద్రి ఆకాంక్షిత

భద్రాద్రి కొత్తగూడెం ఆకాంక్షిత జిల్లా అభివృద్ధి కార్యక్రమాల అమలు స్థితిని సమీక్షించడానికి కేంద్ర ప్రభారి అధికారి, డిపార్ట్మెంట్ ఆఫ్ ఎకనామిక్ అఫైర్స్ అడిషనల్ సెక్రటరీ సాల్మన్ అరోకియా రాజ్ నిన్న ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివిధ శాఖల్లో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని ఆయనకు వివరించారు.

పీటీసీ భద్రాద్రి

కొమురంభీం

ఈరోజు ఆదివాసీ పోరాట యోధుడు కొమురం భీం 85వ వర్ధంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా కొమురం భీం పుట్టి పెరిగిన ఆసిఫాబాద్, ఆదిలాబాద్ జిల్లాల్లో ఈరోజు పాఠశాలలు, కళాశాలలకు ప్రత్యేక సెలవు ప్రకటించింది.

డెస్క్

కేటీఆర్

జల్, జంగల్, జమీన్ అనే నినాదంతో ఆదివాసీ అస్తిత్వం కోసం, ప్రజల హక్కుల కోసం పాటుపడ్డ యోధుడు కొమురం) భీం అని, వారిచ్చిన పోరాట స్ఫూర్తే తెలంగాణ ఉద్యమంలో కూడా ఇమిడి ఉందని బీఆర్ఎస్ శాసన సభ్యులు కే.తారకరామారావు అన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఆసిఫాబాద్ జిల్లాకు కొమురం భీం పేరు పెట్టుకున్నందుకు, జోడేఘాట్‌లో సుందరమైన స్మృతి వనాన్ని ఏర్పాటు

చేసినందుకు, హైదరాబాద్ మహానగరంలో కుమ్రం భీం పేరిట ఆదివాసీ భవనాన్ని నిర్మించినందుకు గర్విస్తున్నామని సోషల్ మీడియా పోస్ట్ లో ఆయన పేర్కొన్నారు.

పీఎన్

జూ

హైదరాబాద్ నెహ్రూ జంతు ప్రదర్శన శాలలో మూడు జీబ్రాలను నిన్న ఎన్ క్లోజర్లోకి ప్రవేశపెట్టారు. 71వ ప్రపంచ వన్యప్రాణి వారోత్సవాల్లో భాగంగా నిన్న జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ డాక్టర్ సువర్ణ  పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సువర్ణ మాట్లాడుతూ.. గుజరాత్ జామ్ నగర్కు చెందిన రాధాక్రుష్ణ ట్రస్ట్ ఈ జీబ్రాలను సమకూర్చిందని, బదులుగా ఇక్కడినుంచి పది మూషిక జింకలను గుజరాత్ కు పంపిస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా జూలో కొత్తగా నిర్మించిన సింబా క్యాంటీన్ను, బేర్ నైట్ హౌస్ను ఆమె ప్రారంభించారు.

పీఎన్

వాతావరణం

రాష్ట్రంలోని హైదరాబాద్, రంగారెడ్డి, ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం సహా 27 జిల్లాల్లో  అక్కడక్కడా ఈరోజు ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రాంతీయ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఆయా జిల్లాలకు పసుపురంగు హెచ్చరిక జారీచేసింది.

పీఎన్

స్కాలర్ షిప్స్

నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్ షిప్ పరీక్ష రాసేందుకు దరఖాస్తు గడువును ఈనెల 14వ తేదీ వరకు పొడిగించినట్లు ప్రభుత్వ పరీక్షల విభాగం తెలియజేసింది. ప్రభుత్వ, స్థానిక సంస్థల, మున్సిపాలిటీ, ఎయిడెడ్, మోడల్ స్కూల్స్ లో ఎనిమిదో తరగతి చదివే విద్యార్థులు ఈ పరీక్ష్ రాసేందుకు అర్హులు.

డెస్క్

మెదక్ జడ్జి

తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూరేపల్లి నందా మెదక్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీలిమ, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, పోలీసు సూపరింటెండెంట్ శ్రీనివాసరావు.. హైకోర్టు జడ్జికి స్వాగతం పలికారు. నిర్వాహకులు చర్చి ప్రాముఖ్యతను హైకోర్టు జడ్జికి తెలియజేశారు.

పీటీసీ మెదక్

క్షీరచంద్ర దర్శనం

వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయంలో నిన్న రాత్రి కోజా గరి పూర్ణిమ వ్రత పూజ సందర్భంగా క్షీర చంద్ర దర్శనము ఘనంగా నిర్వహించారు. భారీ తాంబూలంలో నిండుగా పాలు పోసి అందులో చంద్రుడి దర్శనం చేసుకున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో క్షీర చంద్ర దర్శనం చేసుకున్నారు.

పీటీసీ సిరిసిల్ల

వాల్మీకి జయంతి

మహర్షి వాల్మీకి జయంతిని ఆసిఫాబాద్ జిల్లా కలెక్టరేట్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రూపునర్ రమేష్ తదితరులు వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

పీటీసీ ఆసిఫాబాద్

గద్వాల వాల్మీకి

గద్వాల జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, వాల్మీకి సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

పీటీసీ గద్వాల

సిరిసిల్ల వాల్మీకి

ఆదికవి వాల్మీకి మహర్షి జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకోవాలని, రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీసు సూపరింటెండెంట్ మహేష్ బి గితే అన్నారు. వాల్మీకి జయంతి సందర్భంగా ఆయన నివాళులు అర్పించారు.

పీటీసీ సిరిసిల్ల

వరంగల్ వాల్మీకి

మహనీయుల జీవిత చరిత్రలను తెలుసుకోవడం ద్వారా వారి మార్గంలో పయనించి అనుకున్న లక్ష్యాలను సునాయాసంగా సాధించవచ్చు అనడానికి వాల్మీకి మహర్షి జీవితం నిదర్శనమని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన వాల్మీకి జయంతి వేడుకల్లో ఆమె పాల్గొన్నారు.

పీటీసీ వరంగల్

CLOSING

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి సాయంత్రం 6 గంటల 10 నిమిషాలకు ప్రాంతీయ వార్తలు వింటారు.